# చెవిటి మాలోకం

- ఉలి

"చెవిటిమాలోకం...ఓ..చెవిటిమాలోకం..." గొంతు చించుకుని బిగ్గరగా అరుస్తున్నాడు లంబోదరం.

స్పష్టంగా వినబడుతున్నా ఏమాత్రం వినబడనట్లుగా తన పనిలో తాను నిమగ్నమై ఉన్నాడు శ్రవణ్‌కుమార్.

టేబుల్‌కి దగ్గరగా వస్తూ "అరిచీ...అరిచీ... నాగొంతు నొప్పెడుతోంది కాస్త పలకవయ్యా" ఆయాసంతో అన్నాడు లంబోదరం దీనంగా.

అయినా మౌనంగానే ఉన్నాడు శ్రవణ్‌కుమార్.

లంబోదరం అవస్థని చూసి లోలోపల నవ్వుకుంటూనే బయటపడకుండా జాగ్రత్తపడుతున్నాడతను.

"సన్నగా పీనుగులా ఉన్నవాడికి 'భీమారావు' అని పేరెట్టినట్లు ఈ చెవిటివానికి 'శ్రవణ్‌కుమార్' అని భలే పెట్టారయ్యా..." అంటూ గొణుగుతూ సీట్లో కూర్చున్నాడు లంబోదరం.

తనని కామెంట్ చేసేసరికి తిక్కరేగింది శ్రవణ్‌కుమార్‌కి. కానీ నోరు మెదపలేదు. 'సరిగా వినబడదు' అనే విషయం అబద్ధమని తెలిస్తే తన ఉద్యోగం ఊడిపోతుంది.

అందుకే ఉక్రోషాన్ని అదిమి పట్టుకుని నిమ్మళంగా ఉన్నాడు శ్రవణ్‌కుమార్.

* * *

అసలు విషయం ఒక్కమాటలో చెప్పాలంటే...శ్రవణ్‌కుమార్ నిరుద్యోగి.

ఇండియాలోని అందరి నిరుద్యోగుల్లో ఉన్న అన్ని లక్షణాలూ అతనిలో ఉన్నాయి.

అతని బుర్రలో తెలివితేటలు పుష్కలంగా ఉన్నా చిరుద్యోగమైనా అందించే అదృష్టం గుండుసున్న.

యధావిధిగా న్యూస్‌పేపర్ తిరగేస్తున్న అతనికి ఓ నోటిఫికేషన్ కంటపడింది. అది వికలాంగులకి ముఖ్యంగా ఇఎన్‌టి కేటగిరికి ప్రత్యేకించి కేటాయించబడిన ఉద్యోగం.

నిరుద్యోగుల పాలిట దారిద్ర్యరేఖలా ఉన్న ఏజ్‌బార్ గీతకి అరడగు దూరంలో ఉన్న సకలాంగుడైన శ్రవణ్‌కుమార్‌కి ఆ నోటిఫికేషన్ నిరుత్సాహపరిచింది. ఆ నిరుత్సాహంలోంచే ఉత్సాహాన్ని రేకెత్తించే మెరుపులాంటి ఆలోచన పుట్టింది.

వెంటనే శ్రవణ్‌కుమార్ చెవిటివాడుగా మారిపోయాడు.

శతకోటి దరిద్రాలకి అనంతకోటి ఉపాయాలు.. ఎలాగూ ఉన్నాయిగా!

ఇంకా పేరు మో(సిన)స్తున్న ప్రముఖ డాక్టర్‌తో బేరమాడి ఇరవై వేలు సమర్పించుకుని తాను 'చెవిటివాడు'గా ధృవీకరించిన సర్టిపికెట్‌ని సంపాదించుకున్నాడతను.

అర్హతలన్నీ సమకూర్చుకున్నాక ఆలస్యమెందుకు?

ఉద్యోగ సమరానికి శంఖం పూరించాల్సిందే. వెంటనే ఈ చెవిటివాడు శంఖం ఊదేశాడు. అదే నండీ అప్లికేషన్ పంపించేడు.

ఇన్నాళ్ళుగా పట్టిపీడిస్తున్న నిరుద్యోగ దురదృష్టం శాంతించింది. ఆ ఉద్యోగం శ్రవణ్‌కుమార్‌నే వరించింది.

* * *

"నాయనా...శ్రవణకుమారా!" భుజం పట్టి కుదుపుతూ పిలిచేడు లంబోదరం.

అప్పుడే వినబడినట్టు నటిస్తూ అతని వంక చూసేడు శ్రవణ్‌కుమార్.

"హమ్మయ్య! ఇప్పటికి కరుణించావా తండ్రీ..." అంటూ తన చేతిలోని ఫైళ్లని అతని టేబుల్‌పై పెట్టేశాడు లంబోదరం.

"ఆఁ చెప్పండి సార్" అంటూ చిన్నగా నవ్వుతూ ఫైల్ తీసుకుని విప్పేడు శ్రవణ్‌కుమార్.

"ఈ అక్కౌంట్స్‌లో ఏదో తేడా వచ్చిందట. కాస్త చూడు నాయనా" అన్నాడు లంబోదరం ఆయాసపడుతూ.

"అక్కౌంట్స్‌లో బేడానా! ఈ రోజుల్లో బేడాలు, అణాలు...ఎక్కడున్నాయండీ గురువుగారూ? అంతా పైసలూ, రూపాయలే కదా!" అన్నాడు శ్రవణ్‌కుమార్ తనకి సరిగా వినపడనట్లుగా.

"హమ్మాఁ... చచ్చాను! బేడా కాదు తేడా తే..డా!"చెప్పేడు తేని వత్తొత్తి పలుకుతూ.

"ఓహోఁ...తేడానా!"

"హమ్మయ్యా! నా దుంపతెంచావు కదయ్యా! నీకు అర్థమయ్యేలా అరిచేసరికి నాభిలో ఉన్న ప్రేగు గొంతులోకొచ్చింది" గొణుక్కున్నాడు లంబోదరం.

"అక్కౌంట్స్‌లోకి ప్రేగు రావడం ఏమిటండీ...మీరేమంటున్నారో అర్థంకావడం లేదు!"

"నా ఖర్మ! నీకెలా చెప్పాలో నాకూ అర్థంకావడంలేదు!"

లంబోదరం అవస్థ చూసి ఎగిసివస్తున్న నవ్వును పెదిమలపై రానీయకుండా లోలోపల నవ్వుకున్నాడు శ్రవణ్‌కుమార్.

"ఇదిగో... శ్రవణకుమారా! నీతో అరిచీ, అరిచీ నా గొంతు నొప్పెడుతుందే గానీ నీకు సరిగ్గా వినబడేలా చెప్పడం నా వల్లకాదు. అందుకే ఓ పనిచేస్తానయ్యా! నీకు చెవుడేగానీ గ్రుడ్డివాడివి కాదుగా. నేను చెప్పదలుచుకున్నదేదో ఈ కాగితం ముక్కపై రాసిస్తాను" స్వగతంలా అంటూనే కాగితంపై అసలు విషయం రాసి, అతనికిచ్చి వెళ్ళిపోయేడు లంబోదరం గొప్ప టెక్నిక్‌ని కనుగొన్నాననే విజయ గర్వంతో నవ్వుకుంటూ.

"సూట్టానికి అడివిపందిలాగున్నా ఎంత అర్సినా ఇనబడి సావదూ సెవిటిమాలోకం! గీ ఆఫీసులో ఎవల్ల మీదన్నా కోపమొత్తే లోపట్ల తిట్టుకోవాలే. గీసార్నయితే మొగమ్మీదనే గట్టిగా దులిపెయ్యొచ్చు"

శ్రవణ్‌కుమార్‌కి వినబడదని బయటికి అంటూనే చిన్నగా, వినయంగా నవ్వుతూ దగ్గరికొచ్చాడు ఫ్యూన్.

ఫ్యూన్ వాగిన మాటలన్నీ స్పష్టంగా వినబడి, తిక్కరేగింది శ్రవణ్‌కుమారకి. వాణ్ణి దుమ్ముదులిపేయాలనుకున్నాడు.

కానీ తనకోపమే తన శత్రువవుతుందనీ

కోపాన్ని దిగ్రమింగి శాంతంగా ఉండిపోయాడు శ్రవణ్‌కుమార్.

"ఓరి వెర్రినాగన్న! నిన్ను బాస్ జడలదెయ్యం పిలుత్తోందిరా" అంటూనే కాగితాన్ని అందించేడు ప్యూన్.

దానిపై మేనేజర్ అయిన శాంతకుమారి తన గదిలోకి రమ్మని పిలుపు ఉంది.

"అలాగే వస్తాను నువ్వెళ్లు.." చెప్పేడు శ్రవణ్ కుమార్ ప్రశాంతంగా.

"పెద్ద మేడం పిలిచి చచ్చేక ఎల్లి చావక ఏం చేత్తావులే అడివిపంది.." అంటూ వినయంగా నవ్వుతూ బయటికెల్లిపోయాడు ప్యూన్.

వెళ్తున్న ప్యూన్ వీపుమీద ఒక్క తన్ను తన్నాలనిపించింది శ్రవణ్‌కుమార్‌కి ఉక్రోషంతో.

కానీ తాను చెవిటివాడు కాదనే నిజం బయటపడుతుందనీ, అతని మనసు లోపల గట్టిగా చెంప దెబ్బకొట్టి గుర్తుచేసింది.

నిజంగా చెవిటివాళ్లని ఇలానే టీజ్ చేస్తారా? పాపం వాళ్ళ పరిస్థితి ఇంత దారుణంగా ఉంటుందా?

ఈ అవస్థల నుండి ఎలా బయటపడాలో ఎన్నా



ళ్లిలా భరించాలో తెలియక తికమకపడ్డాడు శ్రవణ్‌కుమార్.

ఎలాగయినా ఈ ఫ్యూన్‌గాడ్ని నడ్డిమీద ఘట్టిగా తన్నాలనుకుని తీర్మానించుకున్నాడతను. అప్పటికి గానీ అతని మనసు శాంతించలేదు.

* * *


"నీలాంటి మేధావికి చెవిటితనం ఇచ్చి ఆ దేవుడే పొరపాటు చేశాడు ఇక మానవులం మనమెంత? నువ్ చేసిన అకౌంట్స్‌లో జరిగింది చిన్నపొరపాటే. అయినా దాని ఫలితం కోట్లలో ఉంది. ఎండిగారు నాపై చర్య తీసుకున్నా నీపై చర్య తీసుకోకుండా క్షమిస్తున్నాను. ఇంకెప్పుడూ పొరపాటు జరగకుండా చూడు! ఆ ఫలితం నేను అనుభవిస్తున్నాను. నన్ను ట్రాన్స్‌ఫర్ చేశారు'' చెమర్చిన కళ్లతో చెప్పింది శాంతకుమారి.

జరిగిన పొరపాటుకు బాధపడుతూ ఏమనాలో తోచక దిగులుగా ఉండిపోయేడు శ్రవణ్‌కుమార్.



## కష్టమేం కాదు

పొడవు, పొడవుకి తగ్గ అందం సొంతం చేసుకున్న టాబూకి కెమేరా ముందు ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం అంటే ఎంతో ఇష్టంట. 'కెమేరా ముందుకి రావడం అంటే చాలామంది అనీజీగా ఫీలవుతారు. అయితే నాకు చిన్నప్పటినుంచి అది అలవాటే. అందుకే నేను సినిమాల్లో ఎలాంటి సీన్స్‌లో, ఎలా నటించాలన్నా చాలా కంఫర్టబుల్‌గా ఫీలవుతాను. అలాగే నా అందం గురించి కూడా. సినిమా తారలంటే గ్లామర్‌కి ప్రాధాన్యత ఇవ్వాలి, అందం తరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలా తీసుకోకపోతే ఇక్కడ మనుగడ కష్టం' అంటోంది టాబూ.




"సారీ నీకు వినపడదు కదూ!'' అని గబగబా కాగితంపై రాసి ఇచ్చిందామె.

పూర్తిగా చదివి బాధపడుతూ 'సారీ' చెప్పేడు శ్రవణ్‌కుమార్. ఇక క్షణం కూడా అక్కడ నిలబడలేక బయటికి వచ్చేశాడతను.

* * *

మేనేజర్ గదినుంచి బయటికొస్తున్న శ్రవణ్‌కుమార్‌ని చూసి వినయంగా నవ్వుతూనే అడిగేడు ఫ్యూన్.

"నీ మొగం చూత్తేనే తెలుత్తాంది గా జడల దెయ్యం తిట్టిందనీ, ఏరా అది వివంది...ఏటైందిరా?''

పిచ్చికోపం ముంచుకొచ్చింది. ఉక్రోషంతో దవడ కండరాలన్నీ బిగుసుకుపోయేయి.

చాలా గట్టిగా ఫ్యూన్ చెంపమీద కొట్టేడు శ్రవణ్‌కుమార్.

జరిగిన దానికి విస్తుపోయేడు ఫ్యూన్. తన మాటలు వినపడ్డాయా ఏంటి? అనుమానం వచ్చిందతనికి.

"నన్ను మేడమ్ జడపట్టి లాగమంటావా? ఒరేయ్ నిన్ను సస్పెండ్ చేయిస్తాను'' అరిచేడు శ్రవణ్‌కుమార్.

"సార్ నేనట్లా అన్లేద్చార్. దేవుని మీన వొట్టు'' వణికిపోతూ భయంగా చెప్పేడు ఫ్యూన్.

"ఆ! మేడమ్ మీదెక్కి కొట్టమంటావా? ఒరేయ్ నిన్నూ...'' బలంగా ఒక తన్ను తన్నాడు ఫ్యూన్‌ని.

"గీ చెవిటోడికి ఏదెట్లా ఇనపడ్తదో సముజైతలేదు మొర్రో'' అంటూ బిగ్గరగా అరుస్తూ ఏడుస్తూ పరుగు లంకించుకున్నాడు ఫ్యూన్.

తన కోరిక నెరవేరినందుకు..సంతోషించేడు శ్రవణ్‌కుమార్.

* * *

శాంతకుమారి మేడమ్‌పై మేనేజింగ్ బోర్డు తీసుకున్న పనిష్మెంట్ చర్య ట్రాన్స్‌ఫర్ గురించి తీవ్రంగా మదనపడ్డాడు శ్రవణ్‌కుమార్.

ఎందుకనో తనింకా చెవిటివానిగా నటించాలనిపించలేదు. శాంతకుమారి మేడమ్ వద్దకెళ్ళి తన రిజైనింగ్ లెటర్ ఇచ్చేడు శ్రవణ్‌కుమార్.

"ఎందుకిలా చేశావయ్యా?'' అడిగింది శాంతకుమారి.

"సారీ మేడమ్! ఏ ఉద్యోగం దొరకక.. చివరికి ఇలా నటించాల్సి వచ్చింది. ఈ లోకంలో నిజమైన చెవిటివాని కంటే ఎక్కువ చెవుడు గలదీ ప్రభుత్వం. నాలాంటి నిరుద్యోగుల ఆత్మఘోష వినపడని ప్రభుత్వమే చెవిటిమాలోకం..బ్రహ్మచెముడు కలది''

అతని మానసిక పరిస్థితి అర్థం చేసుకున్న శాంతకుమారి నచ్చజెప్పే ధోరణిలో చెప్పిందామె సరదాగా నవ్వుతూ. "బ్రహ్మచెముడు అనకు. బ్రహ్మకి చెముడులేదు. నాలుగుతలలకి ఎనిమిది చెవులున్నాయి. అవి స్పష్టంగా వినపడుతున్నాయి''

కోపం తగ్గి కాస్త రిలాక్స్‌డ్‌గా నవ్వేడు శ్రవణ్‌కుమార్.

"నీ పరిస్థితి ఏమిటో ప్రభుత్వానికి ఉత్తరం రాస్తాను. నిన్ను క్షమించి తప్పకుండా ఈ ఉద్యోగం నీకే దక్కేలా చూస్తాను. అప్పుడు ప్రభుత్వమే చెవిటిమాలోకం అనవుగా?''

బదులుగా చిన్నగా నవ్వేడు శ్రవణ్‌కుమార్.

"సరే! అనను. బ్రహ్మచెముడు కాదు, విష్ణు చెముడు అంటాను. గజేంద్రుడి మొర విని సిరికిన్ జెప్పడు చక్రి..అన్నట్టు దిగివచ్చేడుగా!''

"ఆ--ఛాల్చాల్లే...ఇక!'' అందామె నవ్వుతూ.

"ఏమిటీ?'' అడిగేడు వినపడనట్లుగా.

"నీకు వినపడుతుందనీ నాకు తెలుసులే చెవిటి మాలోకం''

★